ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

03-11-2025,సోమవారం

# ఆడవాళ్లు మీకు జోహార్లు




.భారత్ మహిళల వరల్డ్‌కప్ విజయానికి 47 సంవత్సరాల కళ నెరవేరింది.

.ఫైనల్లో 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా పై ఘనవిజయం.

.భారత మహిళల జట్టు ప్రపంచ విజేతగా నిలిచింది.

## .వన్డే ప్రపంచకప్ ట్రోఫీ కోసం దశాబ్దాల నిరీక్షణకు ముగింపు.

## .140 కోట్ల మంది భారతీయుల సంబురానికి కారణమైంది.

**ముంబై,నవంబర్03:**భారత మహిళల క్రికెట్ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ఇది.ఎన్నో సంవత్సరాలుగా భారత మహిళా క్రికెట్ అభిమానులు ఎదురుచూసిన కలల క్షణం చివరికి సాకారమైంది. వన్డే ప్రపంచకప్ ట్రోఫీ కోసం దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలుకుతూ, భారత మహిళల జట్టు ప్రపంచ విజేతగా నిలిచింది.టోర్నీలో పడుతూ లేస్తూ ఫైనల్ వరకు చేరిన భారత్.. తుది పోరులో అదిరే ఆటతీరుతో దక్షిణాఫ్రికాను ఓడించింది. రెండుసార్లు తృటిలో చేజారిన వన్డే ప్రపంచకప్ టైటిల్‌ను మూడోసారి ఒడిసిపట్టింది. 140 కోట్ల మంది భారతీయుల సంబురానికి కారణమైంది.ఆదివారం నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ (2025) కు వేదికైంది.వాస్తవానికి ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కావాల్సింది. కానీ వర్షం కారణంగా రెండు గంటలు ఆలస్యంగా అంటే సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైంది.2025టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్.భారత్‌కు బ్యాటింగ్ అప్పగించింది.షఫాలీ వర్మ (87),దీప్తి శర్మ (58) సత్తాచాటడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది.ప్రొటీస్ జట్టు ముందు 299 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది.అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా వికెట్ ఇవ్వకూడదనే లక్ష్యంగా ఆడింది.దీంతో ఆ జట్టు ఓపెనింగ్ బ్యాటర్లు 9.2 ఓవర్లలో 51 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు.అయితే అమన్‌జోత్ కౌర్ అద్భుత ఫీల్డింగ్‌తో రనౌట్ రూపంలో దక్షిణాఫ్రికా తొలి వికెట్ కోల్పోయింది.ఆ తర్వాత వికెట్లు పడుతున్నా.. కెప్టెన్ లౌరా వోల్వార్ట్ మాత్రం మొండిగా బ్యాటింగ్ చేసింది.సెమీస్‌లో ఇంగ్లాండ్‌పై శతక్కొట్టిన ఆమె.ఫైనల్‌లోనూ అదే రిపీట్ చేసింది.దీంతో ఆమె ఉన్నంత సేపు దక్షిణాఫ్రికా విజయంపై ధీమాగానే ఉంది.కానీ 101 రన్స్ చేసిన తర్వాత దీప్తి శర్మ బౌలింగ్‌లో ఆమె ఔట్ కావడంతో భారత్ విజయం ఖరారైంది. చివరకు దక్షిణాఫ్రికా 246 పరుగులకు ఆలౌట్ అయింది.మహిళా జట్టు ప్రదర్శన ఈసారి అద్భుతంగా నిలిచింది.ప్రతి మ్యాచ్‌లో సమర్థవంతమైన వ్యూహం,అచంచలమైన ధైర్యం,ఆటపై అంకితభావం జట్టు విజయానికి కారణమయ్యాయి. ముఖ్యంగా ఫైనల్‌లో చూపిన పట్టుదల, జట్టు స్ఫూర్తి అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంది. ప్రపంచ వేదికపై భారత మహిళలు తమ సామర్థ్యాన్ని మరోసారి నిరూపించుకున్నారు. ఇది కేవలం ఒక క్రీడా విజయం మాత్రమే కాకుండా,మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిందని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.దేశవ్యాప్తంగా ఈ విజయాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. వీధుల్లో యువతులు,మహిళలు బృందాలుగా డాన్సులు చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.స్వీట్లు పంచుకుని,టపాసులు కాల్చుతూ ఉత్సవ వాతావరణం నెలకొంది. సోషల్ మీడియాలో "కంగ్రాట్స్ ఉమెన్స్ ఇన్ బ్లూ",ఇండియా ప్రౌడ్ ఆఫ్ యూ"అంటూ పోస్టులు వెల్లువెత్తుతున్నాయి.ఈ విజయం భారత క్రీడా చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోనుంది.



# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం.

## 20 మంది మృతి

.కంకర బరువే ప్రాణాంతకం

.మృతుల్లో 15 నెలల చిన్నారి,ఆమె తల్లి ప్రాణాలు కోల్పోయారు.

.రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

.చేవెళ్ల ఘటనాస్థలికి మంత్రి పొన్నం

**మీర్జాగూడ,నవంబర్03:**రంగారెడ్డి జిల్లాలో మరోసారి భయంకరరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో కంకరతో నిండిన టిప్పర్ లారీ వేగంగా దూసుకువచ్చి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఘోర విషాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా,20మందికి పైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.ఉదయం 9:30 గంటల సమయంలో చేవెళ్ల-వికారాబాద్ రహదారిపై ఈ ఘటన జరిగింది.ఒక హృదయ విదారక దృశ్యం అందరినీ కలచివేసింది.మృతుల్లో 15 నెలల చిన్నారి,ఆమె తల్లి కూడా ఉన్నారు.తల్లి తన ఒడిలో పాపను పట్టుకొని ఉండగానే ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు.కంకరలో కూరుకుపోయిన ఆ తల్లీబిడ్డల మృతదేహాలను చూసిన స్థానికులు,తోటి ప్రయాణికులు కన్నీరు మున్నీరయ్యారు. అయ్యో దేవుడా.. ఏంటయ్యా ఈ ఘోరం అంటూ గుండెలు బాదుకున్నారు. చిన్నారిని కంకర కుప్ప నుంచి బయటకు తీసే దృశ్యాలను చూసి మనోవేదనకు గురయ్యారు.1డ్రైవర్ నిర్లక్ష్యం:కంకరతో లోడైన టిప్పర్ లారీని అతివేగంగా నడపడం ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా పోలీసులు భావిస్తున్నారు.వేగ నియంత్రణ లేకుండా దూసుకెళ్లడం వల్ల వాహనం అదుపు తప్పినట్లు తెలుస్తోంది.2.రాంగ్ రూట్ ప్రయాణం:టిప్పర్ లారీ తప్పు దారిలో ప్రయాణించడంతో ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టినట్లు సాక్షులు చెబుతున్నారు.తప్పు మార్గంలో రావడం వల్ల ఢీకొట్టే ప్రమాదం తప్పలేదని అధికారులు తెలిపారు.3.ఇరుకైన రహదారి:ప్రమాదం జరిగిన ఎన్‌హెచ్163 (హైదరాబాద్-బీజాపూర్ రహదారి)ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో రెండు లేన్ల రోడ్డుగా ఉంది.రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం కావడంతో భారీ వాహనాలు ఎదురెదురుగా వస్తున్నప్పుడు డ్రైవర్లకు అంచనా వేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఇది కూడా ప్రమాదాలకు దారితీస్తోందని స్థానికులు చెబుతున్నారు.4.కంకర లోడ్ ప్రభావం:టిప్పర్‌లో భారీగా కంకర ఉండటం ప్రమాద తీవ్రతను మరింత పెంచింది.ఢీ కొట్టిన వెంటనే కంకర మొత్తం బస్సులోకి దూసుకెళ్లి ప్రయాణికులను మట్టిలో ముంచేసింది.దాంతో ఊపిరాడక పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఈ దుర్ఘటన రాష్ట్రాన్ని విషాదంలో ముంచగా,అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేశారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఘటనపై సమగ్ర నివేదిక కోరింది.

## ఈరోజు బంగారం ధరలో భారీ మార్పు..!



**న్యూఢిల్లీ,నవంబర్ 03:**బంగారం ధరలు ఈ రోజు(నవంబర్3)పెరిగాయి.స్టాకిస్టులు,జ్యువెలర్స్ కొత్తగా కొనుగోలు చేయడంతో ధరలు ఎగిసిపోయాయి. ముంబైలో 24 క్యారెట్ బంగారం ధర 1,23,170 (ప్రతి 10 గ్రాములకు),22 క్యారెట్ బంగారం ధర 1,12,900 గా నమోదైంది.ఈ ధరల్లో జీఎస్టీ మరియు మేకింగ్ చార్జీలు చేరడం లేదు.వెండి ధర కిలోకు1,54,000 వద్ద ఉంది. అంతర్జాతీయ ట్రెండ్ ప్రభావం (03/11/25) : అక్టోబర్ 20న నమోదైన అత్యధిక ధర ( 4,381.21)తో పోలిస్తే,బంగారం ధరలు సుమారు 10 తగ్గాయి.డాలర్ విలువ మూడు నెలల గరిష్ఠానికి చేరుకోవడం కూడా బంగారంపై ఒత్తిడిని పెంచింది.టెక్నికల్ అంశాలు,బలమైన డాలర్ కారణంగా బంగారం పై పెరుగుదల ఒత్తిడి తగ్గింది,అని విశ్లేషకుడు కెల్విన్ వాంగ్ తెలిపారు.అమెరికా ఫెడ్ పాలసీ ప్రభావం ఫెడరల్ రిజర్వ్ అక్టోబర్ 29న వరుసగా రెండోసారి 25 బేసిస్ పాయింట్ల వడ్డీరేట్లను తగ్గించింది.డిసెంబర్‌లో మరోసారి వడ్డీరేటు కోత వచ్చే అవకాశం 71 గా అంచనా.వడ్డీరేట్లు తక్కువగా ఉన్నప్పుడు బంగారం మంచి ఇన్వెస్ట్‌మెంట్‌గా పరిగణించబడుతుంది.బంగారం ధరలను ప్రభావితం చేసే అంశాలు ఏమిటి? భారతదేశంలో బంగారం ధరలు ఈ కారణాలపై ఆధారపడతాయి:అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం రేట్లు దిగుమతి సుంకాలు (ఇంపోర్ట్ డ్యూటీ) జీఎస్టీ,పన్నులు రూపాయి-డాలర్‌మారకం విలువల మార్పులుభారతదేశంలో బంగారం ప్రాధాన్యం03/11/25):భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి మాత్రమే కాదు, సంస్కృతి మరియు ఆర్థిక భద్రతకు సూచిక.వివాహాలు, పండుగలు,శుభకార్యాలలో బంగారం కొనుగోలు అనేది సంప్రదాయంగా కొనసాగుతోంది.

## బాపట్లలో ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు మృతి

**విజయవాడ,నవంబర్03:** ఆంధ్రప్రదేశ్‌లో బాపట్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సత్యవతిపేట వద్ద అర్ధరాత్రి సమయంలో కారు,లారీ ఢీకొన్న ఘటనలో నలుగురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు.మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది.మృతులు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు బంధువులుగాగుర్తించబడ్డారు.సమాచారం ప్రకారం,వారు ఎమ్మెల్యే కుమారుడి సంగీత వేడుకకు హాజరై తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.ప్రమాదం ఎలా జరిగింది అనే దానిపై ప్రాథమిక సమాచారం ప్రకారం, వేగంగా వస్తున్న లారీ ఎదురుగా వస్తున్న కారు మీదకు దూసుకెళ్లడంతో ప్రమాదం సంభవించింది.ఢీకొన్న తీవ్రతకు కారు దాదాపు నుజ్జునుజ్జయింది. స్థానికులు వెంటనే అప్రమత్తమై రక్షణ చర్యలు చేపట్టి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. పోలీసు అధికారులు సంఘటనా




స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.వాహనాలను క్రేన్ సాయంతో రహదారి నుండి తొలగించారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారు కర్లపాలెం గ్రామానికి చెందిన పుష్పవతి(60),శ్రీనివాస రాజు(54), బల రామరాజు(65),లక్ష్మి(60) గా గుర్తించారు.గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కుటుంబం తీవ్రవిషాదంలో మునిగిపోయింది.ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు >>2

## క్షణాల్లో ముగ్గురు అక్కాచెల్లెళ్ల బంధాన్ని చిదిమేసిన ప్రమాదం



**మీర్జాగూడ,నవంబర్03:**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వద్ద ఈరోజుఉదయం జరిగిన భయంకర రోడ్డుప్రమాదం తెలుగు రాష్ట్రాలను విషాదంలో ముంచేసింది.తాండూరు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును కంకరతో నిండిన లారీ ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టింది.ఢీ కొట్టిన తీవ్రతకు బస్సు పూర్తిగా ధ్వంసమై,అందులో ఉన్న 24 మందికి పైగా ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు.మృతులలో బస్సు డ్రైవర్,లారీ డ్రైవర్‌తో పాటు 11 మంది మహిళలు,ఒక చిన్నారి ఉన్నారు.గాయపడిన పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్ల ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకంగా మారింది.తాండూరు వడ్డెర గల్లీకిచెందిన తనూషా,సాయి ప్రియా,నందిని అనే ముగ్గురు సోదరీమణులు ఈ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.రోడ్డుపై రక్తపాతం,హృదయ విదారక దృశ్యాలు ఇద్దరు ఉద్యోగాలు చేస్తూ, మరొకరు విద్యార్థిని అయిన వీరు ప్రతిరోజు హైదరాబాద్‌కు ప్రయాణం చేస్తుండేవారు.ఈ రోజు కూడా సాధారణరోజుగా బయలుదేరిన వారు ఒక్కసారిగా బలవన్మరణం పాలవ్వడం వారి కుటుంబాలను,పరిచయులను షాక్‌కు గురిచేసింది. ఘటన స్థలంలో రోడ్డు మొత్తం ధ్వంసమైన బస్సు భాగాలు,రక్తంతో నిండిన దృశ్యాలు మనసును కలచివేస్తున్నాయి. స్థానికులు,రక్షణ బృందాలు తీవ్రంగా శ్రమించి గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. పోలీసులు ప్రమాద కారణాలపై దర్యాప్తు చేపట్టారు.దీంతో గంట నుంచి వాహనదారులు రోడ్డుపైనే పడిగాపులు కాస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. కాగా, పోలీసులు చేపట్టిన సహాయక చర్యల్లో కూడా అపశృతి చోటుచేసుకుంది. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కాళ్లపైకి జేసీబీ ఎక్కింది.దీంతో తీవ్ర గాయాలైన ఆయనను కూడా చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

## రూ.3,084 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్..అనిల్ అంబానీకి భారీ దెబ్బ




**న్యూఢిల్లీ,నవంబర్03:**ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది.రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ మరియు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థల్లో ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారన్న ఆరోపణలతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో ఆయనకు చెందిన రూ.3,084 కోట్ల విలువైన 40కి పైగా ఆస్తులను అటాచ్ చేసింది.ఈ మేరకు అక్టోబర్ 31న ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు.జప్తు చేసిన ఆస్తులు,కేసు నేపథ్యంజప్తు చేసిన ఆస్తుల్లో ముంబైలోని పాలి హిల్‌లో ఉన్న అనిల్ అంబానీ కుటుంబని వాసం,న్యూఢిల్లీ లోని రిలయన్స్ సెంటర్తో పాటు,ఢిల్లీ, నోయిడా,ముంబై,పుణె,హైదరాబాద్,చెన్నై వంటి నగరాల్లో విస్తరించిన పలు నివాస,వాణిజ్య భవనాలు,భూములు ఉన్నాయి.కేసు నేపథ్యం:2017-19 మధ్యకాలంలో యెస్ బ్యాంక్ ఈ రిలయన్స్ ఫైనాన్స్ సంస్థల్లో పెట్టుబడి పెట్టింది.అయితే,2019డిసెంబర్ నాటికి ఈ పెట్టుబడులు నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పీఏ) మారాయి.మోసం తీరు:మ్యూచువల్ ఫండ్లలోని ప్రజాధనాన్ని సెబీ నిబంధనలను తప్పించుకుని,పరోక్షంగా యెస్‌బ్యాంక్ ద్వారా ఆర్హెచ్ ఎఫ్ఎల్, ఆర్‌సీఎఫ్ఎల్ సంస్థలకు మళ్లించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది.ఈ రుణాల మంజూరులో ఎలాంటి తనిఖీలు లేకుండానే స్పీడ్‌ప్రాసెస్"జరిగిందని, కొన్ని సార్లు దరఖాస్తు చేయడానికి ముందే నిధులు విడుదలయ్యాయని >>2

## ఈ నెల 13 వరకు జోగి రమేశ్ కు రిమాండ్



**హైదరాబాద్,నవంబర్03:** ఆంధ్రప్రదేశ్‌లో కల్తీ మద్యం కేసు వేగంగా మలుపులు తిరుగుతోంది. ఈకేసులో వైసీపీ నేత,మాజీ మంత్రి జోగిరమేశ్ తోపాటు ఆయనసోదరుడు రాము అరెస్టయ్యారు. వీరిని కోర్టులో హాజరుపర్చగా,న్యాయమూర్తి ఈ నెల13వ తేదీవరకు రిమాండ్ విధించారు.అనంతరం వారిని విజయవాడ సెంట్రల్ జైలుకు తరలించారు.దీంతో నకిలీ మద్యం కేసులో మొత్తంనిందితుల సంఖ్య23 కిచేరింది.జోగి రమేశ్ను 18గా, ఆయన సోదరుడు రామును 19గా పోలీసులు పేర్కొన్నారు.ఈ పరిణామంతో రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.కల్తీ మద్యం కేసు వెలుగులోకి వచ్చినప్పటి నుండి పోలీసులు దశల వారీగా దర్యాప్తుచేపట్టి,ప్రధాన సూత్రధారులను గుర్తిస్తున్నారు.ఈకేసు వెనుక ఉన్న ఆర్థికలావాదేవీలు,ఉత్పత్తి కేంద్రాలు,సరఫరా నెట్వర్క్ పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.జోగి రమేశ్ పాత్రపై పోలీసులు విశ్లేషణ జరిపి,సమగ్ర ఆధారంగా అరెస్ట్ చేసినట్లు సమాచారం. నిందితులు నకిలీ మద్యం తయారీ,పంపిణీలో కీలక పాత్ర పోషించారని అనుమానిస్తున్నారు.ఈ వ్యవహారంలో మరికొందరునేతలు,వ్యాపారవేత్తల పేర్లు కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.అటు జోగి రమేశ్ >>2

## బాపట్లలో ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు మృతి

>> బాధిత కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలియజేశారు.పోలీసులు డ్రైవర్ నిరక్ష్యం కారణమా,లేక దృష్టి లోపమా అనే అంశంపై దర్యాప్తు జరుపుతున్నారు.

## అనిల్ అంబానీకి భారీ దెబ్బ

>> ఈడీగుర్తించింది.దీనిని ఈడీఉద్దేశపూర్వకమైన,స్థిరమైనని యంత్రణవైఫల్యాలు"గాఅభివర్ణించింది. ఆర్‌కామ్, రికవరీపై దర్యాప్తుఈడీ తన దర్యాప్తును రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) కు కూడా విస్తరించింది. ఇందులో రూ.13,600 కోట్లకు పైగా వ్యవస్థీకృత రుణ మోసాలు" జరిగినట్లు గుర్తించింది.ఈ నేరంలో భాగమైన మరిన్ని ఆస్తులను గుర్తించే పని కొనసాగుతోందని, జప్తు చేసిన ఆస్తుల ద్వారా రికవరీ చేసిన మొత్తం చివరికి ప్రజలకే చెందుతుందని దర్యాప్తు సంస్థ స్పష్టం చేసింది.

## ఈ నెల 13 వరకు జోగి రమేశ్ కు రిమాండ్

>> కుటుంబసభ్యులు ఆయన అరెస్ట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తీసుకువెళ్లిన సమయంలో పోలీసులు, కుటుంబసభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం.జోగి రమేశ్ నిర్దోషి అని,రాజకీయంగా కక్షసాధింపుల కోసం కుట్ర జరుగుతోందని కుటుంబ సభ్యులు ఆరోపించారు.పోలీసులు మాత్రం అన్ని చర్యలు చట్టప్రకారం జరుగుతున్నాయని స్పష్టం చేస్తున్నారు.రాబోయే రోజుల్లో కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# పాపికొండల బోటింగ్ షురూ



**విజయవాడ,నవంబర్03:**గోదావరి ఒడ్డున సుందర దృశ్యాలతో ఆకర్షించే పాపికొండల్లో మరోసారి పర్యాటక సందడి మొదలైంది.పోలవరం ప్రాజెక్టు సమీపంలోని గండిపోచమ్మ వద్ద అధికారులు బోటింగ్ కార్యకలాపాలకు మళ్లీ అనుమతి ఇచ్చారు.నిన్న రెండు బోట్లలో మొత్తం 103 మంది పర్యాటకులు ప్రయాణించి ప్రకృతి అందాలను ఆస్వాదించారు.వాస్తవానికి దీపావళి ముందు నుంచే బోటింగ్ సేవలు ప్రారంభమయ్యాయి.అయితే ఆ తరువాత వచ్చిన భారీ వర్షాలు,గోదావరి నదిలో పెరిగిన వరద ప్రవాహం కారణంగా భద్రతా దృష్ట్యా బోటింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం వాతావరణం సాధారణ స్థితికి చేరడంతో, అధికారులు అన్ని భద్రతా ఏర్పాట్లు చేసి బోటింగ్‌ను తిరిగి ప్రారంభించారు.పాపికొండలు ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత అందమైన పర్యాటక కేంద్రముగా పేరుగాంచాయి. నదీ తీరంలో ఉన్న పచ్చని కొండలు,ప్రశాంతమైన గోదావరి ప్రవాహం,మధ్యలో సాగుతున్న బోట్లు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి. కార్తీక మాసం సందర్భంగా పాపికొండలకు భక్తులు,పర్యాటకులు విపరీతంగా తరలివచ్చే అవకాశం ఉంది.ప్రత్యేకంగా ఈ సీజన్‌లో ప్రకృతి సోయగాలు మరింత చక్కగా కనువిందు చేస్తాయి.కుటుంబ సభ్యులు,స్నేహితులతో కలిసి బోటు ప్రయాణం చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశం అవుతుంది.అటు అధికారులు కూడా పర్యాటకుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు.ప్రతి బోటులో లైఫ్ జాకెట్లు,రక్షణ సిబ్బంది,మరియు ఎమర్జెన్సీ కమ్యూనికేషన్ సదుపాయాలను ఏర్పాటు చేశారు.బోటింగ్ సమయాలు కూడా నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్ధారించారు.పర్యాటక శాఖ పాపికొండలను మరింత అభివృద్ధి చేసేందుకు పలు కొత్త ప్రాజెక్టులను ప్రణాళికలోకి తీసుకువచ్చింది.దీంతో రాబోయే రోజుల్లో పాపికొండలు రాష్ట్ర పర్యాటకానికి కేంద్ర బిందువుగా మారే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

## తైవాన్ విషయంపై జిన్ పింగ్ కు ట్రంప్ వార్నింగ్



**వాషింగ్టన్,నవంబర్03:**తైవాన్ పై దాడి చేస్తే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయో చైనాకు తెలుసన్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ముఖ్యంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఈ విషయం బాగా అర్థం అవుతుందని చెప్పారు.జిన్‌పింగ్ తో భేటీ జరిగిన వేళ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తైవాన్‌పై దాడి చేస్తే తీసుకునే వ్యూహాత్మక ప్రణాళికను వెల్లడించేందుకు ట్రంప్ నిరాకరించారు.దాడి చేస్తే ఏం జరుగుతుందో చైనాకు బాగా అర్థం అవుతుందని తెలిపారు.తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చైనా అధికారులు తైవాన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడం మానుకున్నారని డొనాల్డ్ ట్రంప్ వివరించారు.నేను ఎలాంటి రహస్యాలు వెల్లడించట్లేదు: ట్రంప్ ఒక వేళ తైవాన్ పై దాడి చేస్తే ఏం జరుగుతుందో మీకే తెలుస్తుంది.దీనికి సమాధానం ఆయనకు అర్థమవుతుంది. ఇది భేటీలో ఎప్పుడూ ఒక అంశంగా రాలేదు.ఆయన ఎప్పుడూ దాని గురించి ప్రస్తావించలేదు.ఆయన దానిని ఎప్పుడూ ప్రస్తావించలేదని ప్రజలు కొంచెం ఆశ్చర్యపోయారు. ఎందుకంటే ఆయన దానిని బాగా అర్థం చేసుకున్నారు. నేను ఎలాంటి రహస్యాలు వెల్లడించట్లేదు.ఏదైనా జరిగితే ఏమి జరుగుతుందో మీకు కచ్చితంగా చెప్పే వారిలో నేను ఒకరిగా ఉండాలని అనుకోవట్లేదు.ట్రంప్,జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు అమెరికాచైనా మధ్య వాణిజ్య యుద్ధం నెలకొన్న వేళ ఇరు దేశాల అధ్యక్షులు కలిశారు. దాదాపు ఆరేళ్ల తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్,చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ అయ్యారు. దక్షిణ కొరియాలో జరుగుతున్న ఆసియా పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సులో భాగంగా ఇరు దేశాధినేతలు సమావేశమయ్యారు.అమెరికాచైనా వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించాలనే లక్ష్యంతో ట్రంప్,జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి.ఈ సమవేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.జిప్‌పింగ్‌తో కలిసి పనిచేస్తా: ట్రంప్ ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు జిప్‌పింగ్‌తో కలిసి పనిచేస్తానని ట్రంప్ చెప్పారు. జిన్‌పింగ్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందన్న ట్రంప్ కొన్ని అంశాలపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిపారు. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ట్రంప్‌ను కలిసినందుకు ఆనందంగా ఉందని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ అన్నారు. ట్రంప్ మార్గదర్శకత్వంలో ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.రెండు ప్రముఖ ఆర్థిక వ్యవస్థల మధ్య అప్పుడప్పుడు ఘర్షణలు తలెత్తడం అనేది సాధారణ విషయమేనన్నారు.అయితే,ఇరుదేశాల సంబంధాలు సరైన మార్గంలో ఉండాలని జిన్‌పింగ్ సూచించారు.

## అన్నను చంపి.ఆపై గర్భిణీ వదినపై అత్యాచారం

**గుజరాత్,నవంబర్01:**గుజరాత్ రాష్ట్రంలోని జునాగఢ్ జిల్లాలో ఓ భయంకర సంఘటన చోటుచేసుకుంది. బీహార్ నుంచి వలస వచ్చిన కుటుంబంలో 15 ఏళ్ల బాలుడు సొంత అన్నను హత్య చేసి, ఆరు నెలల గర్భవతైన వదినపై అత్యాచారం చేసి చంపిన ఘటన స్థానికులను షాక్‌కు గురి చేసింది.అంతేకాకుండా,ఈ నేరాన్ని దాచిపెట్టడానికి తల్లితో కలిసి మృతదేహాలను ఇంటి వెనుక పాతిపెట్టి,చుట్టుపక్కల వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.కుటుంబ నేపథ్యం జునాగఢ్ జిల్లా గ్రామీణ ప్రాంతంలోని ఓ ఆలయంలో పూజారిగా పనిచేసిన కుటుంబ తండ్రి కొవిడ్ మహమ్మారిలో ప్రాణాలు కోల్పోయాడు.తండ్రి మరణం తరువాత కుటుంబ బాధ్యత పెద్ద కొడుకు భుజాన వేసుకున్నాడు. అతను ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ తల్లి, తమ్ముడిని పోషించేవాడు. తర్వాత అతను పెళ్లి చేసుకుని స్థిర జీవితం మొదలుపెట్టాడు.భార్య ఆరు నెలల గర్భవతిగా ఉండేది.ఇటీవలి కాలంలో అన్నాచెల్లెళ్ల మధ్య తరచూ తగాదాలు జరిగేవి.అన్న తరచూ తమ్ముడిని మందలించడం,కొట్టడం వల్ల అతనిలో పగ పెరిగింది.అక్టోబర్ 16న తమ్ముడు ఇనుప రాడ్‌తో అన్నపై దాడి చేసి హత్య చేశాడు. ఆ తర్వాత,వదినపై అత్యాచారం చేసి, ఆమెను కూడా చంపేశాడు.నేరం దాచిపెట్టే ప్రయత్నంతల్లి సాయంతో అన్నావదినల మృతదేహాలను నగ్నంగా ఇంటి వెనుక పాతిపెట్టారు.తరువాత,చుట్టుపక్కల వారికి "వాళ్లు బీహార్‌కు వెళ్లిపోయారు" అని అబద్ధం చెప్పారు.కానీ దీపావళి సందర్భంగా బీహార్‌లోని బంధువులు కాల్ చేసినా స్పందన రాకపోవడంతో అనుమానం మొదలైంది.తల్లిని ప్రశ్నించినప్పుడు ఆమె "వాళ్లు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు"అని చెప్పడంతో బంధువులు మరింత ఆందోళనకు గురయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణలో భయానక నిజం వెలుగులోకి వచ్చింది.పోలీసులు మృతదేహాలను వెలికితీసినప్పుడు,మహిళ గర్భంలో ఉన్న పిండం కూడా బయటకు వచ్చినట్లు తేలింది.ఈ ఘోరానికి పాల్పడిన బాలుడిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించకపోవడంతో అధికారులు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు.పోలీసులు హత్య కేసు నమోదు చేసి తల్లీకొడుకులను అరెస్టు చేశారు.

# రేర్ ఎర్త్ రంగంలోకి దూసుకెళ్తున్న భారత్

## చైనా ఆధిపత్యం



**న్యూఢిల్లీ, నవంబర్03:**అరుదైన భూమి అయస్కాంతాల (రేర్‌ఎర్త్‌మ్యాగ్నెట్స్) తయారీ రంగంలో చైనా ఆధిపత్యానికి గండికొట్టేందుకు భారత్ ఓ భారీ వ్యూహంతో ముందుకొస్తోంది.ఈ కీలక రంగంలో దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పథకం విలువను మూడు రెట్లు పెంచి రూ.7,000కోట్లకు పైగా (సుమారు788 మిలియన్లు) చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు బ్లూమ్‌బర్గ్ తనకథనంలో వెల్లడించింది.ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన వనరులు,రక్షణపరికరాల తయారీలో ఈ అయస్కాంతాలు అత్యంత కీలకం.చైనా ఆంక్షలు,భారత వ్యూహం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 90 శాతం రేర్ ఎర్త్ ఖనిజాలను చైనాయే ప్రాసెస్ చేస్తోంది.ఇటీవల ఏప్రిల్‌లో ఈ ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు కఠినతరం చేయడంతో ప్రపంచ దేశాలు ఉలిక్కిపడ్డాయి.కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చవద్దని ప్రధాని నరేంద్రమోదీ హెచ్చరించిన నేపథ్యంలోనే తాజా నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ తాజా ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తోందని సమాచారం.ఈ పథకం కింద,ఉత్పత్తి ఆధారిత,మూలధన సబ్సిడీల ద్వారా సుమారు ఐదు దేశీయ కంపెనీలకు ప్రభుత్వం మద్దతు ఇవ్వనుంది.సవాళ్లు,భవిష్యత్ ప్రత్యామ్నాయాలు చైనా ఆధిపత్యాన్ని సవాలు చేయడం భారత్‌కు అంత సులభం కాదు.ఈ రంగంలో నిధుల కొరత,సాంకేతిక నైపుణ్యం లేకపోవడం,అలాగే రేడియోధార్మిక వ్యర్థాల కారణంగా తవ్వకాలలో పర్యావరణ సమస్యలు వంటి సవాళ్లు ఎదురుకానున్నాయి.ఈ సవాళ్లను అధిగమించడానికి,ప్రభుత్వం రేర్ ఎర్త్ ఖనిజాలపై ఆధారపడటాన్ని తగ్గించే సింక్రోనస్‌రిలక్టెన్స్ మోటార్లసాంకేతికతపై పరిశోధనలకు నిధులు సమకూరుస్తోంది. అయితే, అమెరికా,యూరప్ దేశాలకు ఇచ్చినట్టుగానే,భారత్‌కు కూడా చైనా ఎగుమతి నియంత్రణలను సడలిస్తే,చౌకైన చైనా మ్యాగ్నెట్స్ భారత మార్కెట్‌ను ముంచెత్తి,దేశీయ పెట్టుబడులను దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## అణ్వాయుధ పరీక్షలకు సిద్ధమవుతున్న అమెరికా



**వాషింగ్టన్, నవంబర్03:**అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాలంటూ ట్రంప్ తాజాగా జారీ చేసిన ఆదేశాలపై అమెరికా ఎనర్జీ డిపార్ట్‌మెంట్ మంత్రి క్రిస్ రైట్‌వివరణ ఇచ్చారు.తాము జరపబోయే పరీక్షల్లో ఎలాంటి అణు విస్ఫోటనాలు ఉండవని స్పష్టంచేశారు.రష్యా,చైనాలతో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల అణ్వాయుధ పరీక్షలను మొదలు పెట్టాలని తమ దేశ యుద్ధ శాఖను ఆదేశించారు.దీంతో,ప్రపంచవ్యాప్తంగా కలకలం రేగింది.ఈ విషయంపై అమెరికా ఎనర్జీ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ క్రిస్ రైట్ తాజాగా స్పష్టతనిచ్చారు.తాజా పరీక్షల్లో ఎలాంటి అణు విస్ఫోటనాలు ఉండబోవని స్పష్టంచేశారు.అణ్వాయుధానికి సంబంధించి ఇతర వ్యవస్థలన్నీ లక్ష్యాల మేరకు పని చేస్తున్నాయో లేదో తెలుసుకునేందుకు ఈ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.పాత ఆయుధాలను భర్తీ చేయనున్న కొత్త ఆయుధాలపై ఈ పరీక్షలు నిర్వహిస్తామని కూడా వివరించారు.అణ్వాయుధ పరీక్షలపై ట్రంప్ కామెంట్స్ అమెరికా దాదాపు 33 ఏళ్లుగా ఎలాంటి అణు పరీక్షలు నిర్వహించలేదు.అయితే,గురువారం ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో సంచలన పోస్టు పెట్టారు.అమెరికా మళ్లీఅణ్వాయుధ పరీక్షలకు సిద్ధమవుతున్నట్టు చెప్పారు. చైనా అధినేత జీ జిన్‌పింగ్‌తో సమావేశానికి ముందు ట్రంప్ చేసిన ఈ ప్రకటన కలకలం రేపింది. ఆ తరువాత శుక్రవారం కూడా ట్రంప్ మరోసారి అణ్వాయుధ పరీక్షలపై మళ్లీ అవే కామెంట్స్ చేశారు.అయితే,భూగర్భ అణు విస్ఫోటనాలు ఉంటాయా అన్న ప్రశ్నకు మాత్రం ఆయన సమాధానం దాటవేశారు.రష్యా,చైనాలు కూడా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా వాటి గురించి బయటకు చెప్పట్లేదని అన్నారు.ఇవేవీ అణు విస్ఫోటనాలు కావు ఈ నేపథ్యంలో రైట్ క్లారిటీ ఇచ్చారు.1960,1970,1980ల్లోజరిపిన అణు పరీక్షల్లో పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించామని అన్నారు. ఈ డేటా ఆధారంగా కంప్యూటర్‌ల సాయంతో నూతన బాంబు డిజైన్‌ల వ్యవస్థలను విశ్లేషిస్తామని వివరించారు.నియంత్రిత విధానంలో విస్ఫోటనాలను పరీక్షించినా ఇవేవీ అణువిస్ఫోటనాలు కావని తెలిపారు.పలు అంతర్జాతీయ సంస్థలు చెబుతున్న దాని ప్రకారం,ప్రస్తుతం రష్యా వద్ద5,449 అణువార్‌హెడ్స్ ఉన్నాయి.రెండో స్థానంలో ఉన్న అమెరికా వద్ద 5,277 అణు వార్‌హెడ్స్ ఉన్నాయి.

## తేజస్వీ యాదవ్ ధీమా - బీహార్‌లో ఆర్జేడీ విజయం ఖాయం



**న్యూఢిల్లీ, నవంబర్ 01:**బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తమదేనని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ధీమాగా ప్రకటించారు.ఈ నెల 14న ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు వెలువడుతాయని,18న తానుముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.మహాఘట్ బంధన్ కూటమి ప్రభుత్వం బీహార్‌లో ఏర్పడడం ఖాయమని తేజస్వీ చెప్పారు.నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న హామీతమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో నేరాల నిర్మూలనపై దృష్టి పెడతామని తేజస్వీ వెల్లడించారు.కుల,మత భేదాలు లేకుండా నేరస్తులందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని,డిసెంబర్ 26 నుంచి జనవరి 26 లోపు రాష్ట్రంలోని అన్ని నేరస్తులు జైలులో ఉంటారని ప్రకటించారు.చట్టప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.మొకామా హత్య కేసు నేపథ్యంలో వ్యాఖ్యలు జేడీయూ అభ్యర్థి,మొకామా మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్ అరెస్టుతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి.జన్ సురాజ్ పార్టీ కార్యకర్త దులార్ చంద్ హత్య కేసుపై స్పందించిన తేజస్వీ,నేరస్తులకు ఎటువంటి సడలింపు ఇవ్వబోమని అన్నారు.ప్రధాని మోదీపై విమర్శలుబీహార్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారాన్ని ప్రస్తావిస్తూ,రాష్ట్రంలో ప్రతిరోజు నేరాలు జరుగుతున్నాయని తేజస్వీయాదవ్ విమర్శించారు.నేరాలపై స్పందించాల్సిన సమయం ఇదే అని ఆయన అన్నారు.ఆర్జేడీ నేత వ్యాఖ్యలపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీ వ్యంగ్యంగా స్పందించారు. ప్రజలు మళ్లీ సీఎం నితీశ్ కుమార్‌కే ఓటు వేస్తారని,ఈ విషయాన్ని తేజస్వీ కూడా బాగా తెలుసని అన్నారు. ఎన్నికల తర్వాత తేజస్వీ విహార యాత్ర" పేరుతో విదేశాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# కరూర్ తొక్కిసలాట ..306 మంది కి సమన్లు

## జారీ చేసిన సీబీఐ



**కరూర్,నవంబర్03:**తమిళనాడును కుదిపేసిన కరూర్ తొక్కిసలాట ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తును వేగవంతం చేసింది.నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)పార్టీ నిర్వహించిన సభలో జరిగిన ఈ దుర్ఘటనకు సంబంధించి 306 మందికి విచారణకు హాజరు కావాలంటూ సమన్లు జారీ చేసింది.సెప్టెంబర్ 27న వేలుచామీపురంలో జరిగిన ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా గాయపడ్డారు.విచారణ బృందం,కీలకాంశాలు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి, ఏడీజీపీలు సోనాల్ మిశ్రా,సుమిత్ శరణ్ పర్యవేక్షణలో సీబీఐ అధికారి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని బృందం కరూర్‌లో తాత్కాలిక క్యాంపు ఏర్పాటు చేసుకుని విచారణ జరుపుతోంది.దర్యాప్తు కోణాలు:ఈ ఘటనలో నిర్వాహకుల వైఫల్యం,జన నియంత్రణలో లోపాలు,సభకు అనుమతులు ఇచ్చిన అధికారుల పాత్రపై సీబీఐ ప్రధానంగా దృష్టి సారించింది.సాక్షులు: మృతుల, క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో పాటు సభకు జన సమీకరణ చేసిన టీవీకే పార్టీకి చెందిన తమిళగ రాష్ట్రీయ పేరవై (టీఆర్‌పీ) విభాగం సభ్యులకు కూడా సమన్లు జారీ అయ్యాయి.పోలీసు విచారణ: సభకు అనుమతి ఇచ్చిన కరూర్ సిటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మణివన్నన్‌ను అధికారులు రెండు గంటలకు పైగా ప్రశ్నించారు.గుర్తించవచ్చని అధికారులు భావిస్తున్నారు. విచారణను మరింత లోతుగా జరిపేందుకు, చెన్నై పనైయూర్‌లోని టీవీకే పార్టీ ప్రధాన కార్యాలయంలో కూడా విచారణ జరపాలని సీబీఐ యోచిస్తోంది.

# బాధితులను ఆదుకోవాలని కేసీఆర్,

## కేటీఆర్ విజ్ఞప్తి



**శ్రీకాకుళం, నవంబర్01:**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజీ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రాష్ట్రాన్ని కుదిపేసింది.తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కంకరతో నిండిన టిప్పర్ లారీ ఎదురుగా వచ్చి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోగా,పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు తెలిపారు.కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం ఈ ఘటనపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కేసీఆర్ మాట్లాడుతూ, ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు(రీదిళి) తీసుకోవాలి. గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించాలి," అని అన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి, వారిని అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన సూచించారు.కేటీఆర్ సంతాపం, ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కూడా ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ,చేవెళ్ల మండలం ఖానాపూర్ వద్ద జరిగిన ఈ ప్రమాదం మనసును కలచివేసింది. 21మంది ప్రాణాలు కోల్పోవడం రాష్ట్రానికి పెద్దనష్టం,అని పేర్కొన్నారు. గాయపడిన వారికి ఉత్తమ వైద్యం అందించాలనీ,మృతుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలనీ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.ఆయన మరింతగా మాట్లాడుతూ,రహదారులపై ఉన్న గుంతలు, తగిన రహదారి భద్రతా చర్యల లోపం వంటి అంశాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని సూచించారు.బాధితుల పట్ల ప్రగాఢ సానుభూతి కేసీఆర్ మరియు కేటీఆర్ ఇద్దరూ తమ సంతాప సందేశాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితుల కుటుంబాలకు మద్దతు ఇవ్వాలని,ప్రజలు కూడా సహకరించాలని పిలుపునిచ్చారు.సంఘటన స్థలంలో విషాద వాతావరణం ఘటన జరిగిన తర్వాత చేవెళ్ల ప్రభుత్వాసుపత్రి వద్ద ప్రయాణికుల కుటుంబ సభ్యులు,స్థానికులు తాకిడి చేశారు. అక్కడ హృదయ విదారక దృశ్యాలు నెలకొన్నాయి.అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేస్తూ గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు.

## హైకోర్టులో కొనసాగుతున్న స్థానిక ఎన్నికల నిర్వహణ



**న్యూఢిల్లీ,నవంబర్03:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశం మరోసారి హైకోర్టు దృష్టికి వచ్చింది.ఈ రోజు హైకోర్టులో ఈ కేసుపై విచారణ జరిగింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు తాము పూర్తి స్థాయిలో సిద్ధంగాఉన్నామని,అవసరమైన ఏర్పాట్లు దాదాపు పూర్తి చేశామని ఎన్నికల సంఘం తరఫున న్యాయవాదులు తెలిపారు.
అయితే హైకోర్టు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ప్రశ్నించింది.ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఏ విధమైన అభిప్రాయంతో ఉందో వివరించమని అడిగింది.దీనికి రాష్ట్ర ప్రభుత్వం సమాధానంగా కొంత సమయం కావాలని కోరింది.ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలు,ఆర్థిక అంశాలు,స్థానిక సంస్థల వారీగా సరిచూడాల్సిన అంశాలపై చర్చించి తమ అభిప్రాయం సమర్పిస్తామనిప్రభుత్వన్యాయవాదితెలిపారు.దీంతో హైకోర్టు ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## కాల్పుల విరమణ పొడిగించిన మవోయిస్టు

**న్యూఢిల్లీ, నవంబర్ 03:**మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వంఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో, మావోయిస్టు పార్టీ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది.తెలంగాణలో కాల్పుల విరమణను మరోఆరునెలల పాటుపొడిగిస్తున్నట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది.ఈ మేరకు సోమవారం మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఒక లేఖ విడుదలైంది.కాల్పుల విరమణ పొడిగింపు కారణాలు గత ఏప్రిల్,మే,జూన్ నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్నిపార్టీలు,ప్రజా సంఘాలు,సామాజిక వర్గాలు శాంతియుత వాతావరణం కొనసాగాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశాయని మావోయిస్టు పార్టీ గుర్తు చేసింది.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ర ప్రభుత్వం కూడా స్పందించిందని,ఈ క్రమంలో గత మే నెలలో తాము 6 నెలలపాటు కాల్పుల విరమణను ప్రకటించామని పేర్కొంది. గడిచిన ఆరు నెలల కాలంలో తాము అనుకున్న విధంగా శాంతియుత వాతావరణం కొనసాగేలా వ్యవహరించామని,భవిష్యత్తులోనూ ఇలాంటి వాతావరణాన్నే ప్రజలు కోరుకుంటున్నారని లేఖలో రాసుకొచ్చారు.కాబట్టి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో ఆరు నెలల పాటుకాల్పుల విరమణను ప్రకటిస్తున్నామని, ప్రభుత్వం వైపు నుంచి కూడా గతంలో మాదిరిగానే సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.కేంద్రప్రభుత్వం పై ఆరోపణలు అయితే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం తెలంగాణలో నెలకొన్న శాంతి వాతావరణానికి భంగం కలిగించేందుకు పిలుపునిచ్చారు.

వార్త న్యూస్ యాప్

డౌన్లోడ్ చేసుకోండి




DOWNLOAD

## పటాన్‌చెరులో రసాయన ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్, నవంబర్03:** ఆసియాలో అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతాల్లో ఒకటైన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఆదివారం రాత్రి పెద్ద ఎత్తున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక రూప కెమికల్స్ ఫ్యాక్టరీలో రాత్రి 8గంటల సమయం లో మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంత ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ ప్రాంతం హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో వార్త రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పటాన్‌చెరు ప్రాంతంలోవందలాదిఫార్మా, కెమికల్, మెకానికల్, ప్యాకేజింగ్ సంస్థలు పనిచేస్తుండటంతో ప్రమాదం పెద్దదిగా మారే అవకాశం ఉందని అధికారులు భావించారు. మంటల తాలూకు ప్రభావం–భారీ పేలుళ్లతో కంపించిన పరిసరాలు సమాచారం ప్రకారం, ఆ ఫ్యాక్టరీ కొద్ది నెలలుగా మూసివేసి ఉన్నందున ఆ సమయంలో ఎవరూ లోపల లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదు. అయితే, ఫ్యాక్టరీలో నిల్వ ఉంచిన రసాయన డ్రములు వరుసగా పేలిపోవడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ పేలుళ్ల శబ్దం పటాన్‌చెరు, ఇస్నాపూర్, ముత్తంగి వరకు వినిపించిందని స్థానికులు తెలిపారు. ప్రజలు భయంతో ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు. ఫైర్ సిబ్బంది పోరాటం–మంటలు ఆరు గంటలతర్వాత అదుపులోకి అగ్నిమాపకసిబ్బంది వేగంగా స్పందించి ఏడు ఫైర్ ఇంజిన్‌లతో రాత్రంతా మంటలపై పోరాటం చేశారు. సమీప పరిశ్రమలకు మంటలు వ్యాపించకుండా నియంత్రించగలిగారు. జిల్లా ఎస్పీ, రెవెన్యూ అధికారులు, ఎమ్మెల్యేలు స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని పర్యవేక్షించారు. మంటలు పూర్తిగా అదుపులోకి రావడానికి సుమారు ఆరు గంటల సమయం పట్టింది. ప్రాథమిక లెక్కల ప్రకారం, కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. పర్యావరణ ప్రభావం పరిశీలనలో పొగతోగాలి నాణ్యత దెబ్బతిన్నదా, రసాయనాల ప్రభావం పరిసర ప్రాంతాలపై ఉందా అనే అంశాలపై పర్యావరణ శాఖ బృందం పరిశీలన ప్రారంభించింది. ఈ ఘటనతో పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై మళ్లీ ప్రశ్నలు తలెత్తాయి. పటాన్‌చెరు ప్రజలు ప్రభుత్వం కఠినమైన భద్రతా తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## సీఏ 2025 ఫలితాలు విడుదల




**న్యూఢిల్లీ, నవంబర్ 03:** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సీఏ 2025 ఫలితాలను విడుదల చేసింది. ఫౌండేషన్, ఇంటర్మీడియేట్, ఫైనల్ కోర్సుల ఫలితాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోఉన్నాయి. అభ్యర్థులు తమ రోల్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలను చూడవచ్చు. సెప్టెంబర్ 2025 లో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఏడాది సీఏ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం గత ఏడాదితో పోలిస్తే కొద్దిగా పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఫౌండేషన్ కోర్సులో అనేక మంది విద్యార్థులు అగ్ర ర్యాంకులుసాధించగా, ఫైనల్‌లో అఖిల భారత స్థాయిలో టాప్ స్థానాలు పొందిన విద్యార్థుల జాబితాను కూడా సంస్థ ప్రకటించింది. ఫలితాలతో పాటు మార్క్‌షీట్లు కూడా వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీఏగా కెరీర్ కొనసాగించాలని ఆశించే విద్యార్థుల కోసం త్వరలోనే తదుపరి అడ్మిషన్‌షెడ్యూల్, రిజిస్ట్రేషన్ తేదీలను ప్రకటించనుంది. ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆర్టికల్‌షిప్ మరియు ప్రాక్టికల్ ట్రైనింగ్‌లో చేరేందుకు అర్హులవుతారు. సంస్థ తెలిపిన ప్రకారం, ఈ ఏడాది ర్యాంక్ హోల్డర్లకు ప్రత్యేక సత్కార కార్యక్రమం కూడా నిర్వహించనుంది.

## రాబోయే మూడు రోజుల్లో వర్షాల సూచన

**విజయవాడ, నవంబర్03:** ఆంధ్రప్రదేశ్ మరియు యానాం ప్రాంతాల్లో ప్రస్తుతం దిగువ ట్రోపో ఆవరణంలో వాయువ్యదిశలో గాలులు వీస్తున్నాయి. ఈ వాతావరణ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు, ఉరుములు, మెరుపులు చోటుచేసుకునే అవకాశంఉందని వాతావరణశాఖతెలిపింది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం ప్రాంతాల్లో వాతావరణం ఈరోజు, రేపు: తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. కొన్నిచోట్ల మెరుపులు సంభవించవచ్చు. ఎల్లుండి: కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరువర్షాలు పడే అవకాశంఉంది. ఉరుములు, మెరుపులు నమోదయ్యేఅవకాశమూఉంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ వాతావరణ సూచన ఈరోజు: తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. రేపు: కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మెరుపులు కూడా సంభవించవచ్చు. ఎల్లుండి: అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు సంభవించవచ్చు. రాయలసీమ ప్రాంతంలో వాతావరణం ఉంది.

## అమ్మోరు అమ్మవారు, శివగామి రాజమాత - కొత్త లుక్




**టాలీవుడ్, నవంబర్03:** అలనాటి స్టార్ హీరోయిన్ రమ్యకృష్ణను ఎవరు మరిచిపోగలరు! అమ్మోరులో దేవతగా మెప్పించిన ఆమె, బాహుబలిలో శివగామి పాత్రతో కోట్లాది అభిమానుల మనసుల్లో స్థానం సంపాదించారు. ఇప్పుడు మళ్లీ ఆమె ఓ సరికొత్త లుక్‌లో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నారు. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) తెరకెక్కిస్తున్న పోలీస్ స్టేషన్ మే భూత్" సినిమాలో రమ్యకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా కోసం ఆమె గెటప్ పూర్తిగా భిన్నంగా ఉంది. కొంచెం రఫ్ లుక్, సీరియస్ ఎక్స్‌ప్రెషన్, కళ్లలో కసితో కనిపించే రమ్యకృష్ణ ఫొటోను ఆర్జీవీ తన శ్రీ (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేశారు. నెటిజన్ల స్పందన ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదేనా మన శివగామి?"ఇంత చేంజ్ ఎలా?"ఈ లుక్ వెనక ఏదో సస్పెన్స్ ఉంది"అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. కొందరు ఆమె కొత్త పాత్ర గురించి ఊహాగానాలు చేస్తున్నారు ఈసారి రమ్యకృష్ణ విలన్ పాత్రలో కనిపించబోతుందేమో" అని నెటిజన్లు చర్చిస్తున్నారు. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలో తనదైన ఇమేజ్‌ను సృష్టించుకున్న రమ్యకృష్ణ, ఇటీవల వెబ్ సిరీస్‌లు, ప్రత్యేక పాత్రల ద్వారా కూడా ఆకట్టుకుంటున్నారు. ఇప్పుడు ఆర్జీవీతో కలిసి ఈ సస్పెన్స్ థ్రిల్లర్ ప్రాజెక్ట్ చేయడం ఆమె కెరీర్‌లో మరో ప్రత్యేక అధ్యాయం కానుంది. ముగింపు రమ్యకృష్ణ కొత్త లుక్ చూసిన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అమ్మోరు అమ్మవారిగా చూసిన రమ్య ఇప్పుడు పూర్తిగా మారిపోయింది" అని కామెంట్లు చేస్తున్నారు. ఆర్జీవీ దర్శకత్వంలో వస్తున్న పోలీస్ స్టేషన్ మే భూత్" సినిమా ఎలా ఉండబోతుందో తెలుసుకోవడానికి ప్రేక్షకులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.


## విజయం వెనుక నాలుగేళ్ల ప్రణాళిక నమ్మకం ఉన్నాయి



**ముంబై, నవంబర్03:** కలలకు రెక్కలు తొడిగితే, అవి కచ్చితంగా నిజమవుతాయనడానికి నిన్న రాత్రి జరిగిన సంఘటనే నిదర్శనం. అమ్మాయిలు అద్భుతంగా ఆడారు, కానీ ఈ చారిత్రక విజయం వెనుక ఉన్న మద్దతును మనం గుర్తించాలి. ఇది ఒక్కరోజులో వచ్చింది కాదు, నాలుగేళ్ల పక్కా ప్రణాళిక, నమ్మకం దీనికి పునాది"అని భారత మహిళా క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ అన్నారు. భారత మహిళల జట్టు సాధించిన చారిత్రక విజయం నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, ఈ గెలుపునకు బీసీసీఐ వేసిన బలమైన పునాదే కారణమని అభిప్రాయపడ్డారు. జై షా సంస్కరణలు, విప్లవాత్మక మార్పులుబీసీసీఐ కార్యదర్శిగా జై షా ఉన్న సమయంలో మహిళల క్రికెట్ స్వరూపాన్నే మార్చేసే కొన్ని కీలక సంస్కరణలు ప్రవేశపెట్టారని మిథాలీ గుర్తుచేశారు. ఈ సంస్కరణలు మహిళల క్రికెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయని ఆమె వివరించారు: సమాన మ్యాచ్ ఫీజులు: పురుషులతో సమానంగా మహిళలకు మ్యాచ్ ఫీజులు ఇవ్వడం. డబ్ల్యూపీఎల్: మహిళల ప్రీమియర్ లీగ్ (జూశిలి) ప్రారంభించడం. దేశీయ నిర్మాణం: దేశీయ క్రికెట్ నిర్మాణాన్ని పటిష్టం చేయడం. ప్రోత్సాహం: ఇండియాఏ జట్లకు విదేశీ పర్యటనలు, అండర్19 స్థాయిలో బలమైన వ్యవస్థ ఏర్పాటు చేయడం వంటి చర్యలు ప్రతిభావంతులైన క్రీడాకారిణులు వెలుగులోకి రావడానికి దోహదపడ్డాయి. ఈ చర్యలే నేటి విజయానికి పునాది రాళ్లుగా నిలిచాయని ఆమె అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ప్రాధాన్యత

అంతర్జాతీయ స్థాయిలో కూడా మహిళల క్రికెట్‌కు ప్రాధాన్యత పెరగడంపై మిథాలీ హర్షం వ్యక్తం చేశారు. ఐసీసీ కూడా మహిళల క్రికెట్‌ను మరింత ముందుకు తీసుకెళుతోందని అన్నారు. ప్రపంచ కప్ ప్రైజ్ మనీని ఏకంగా 13.88 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ. 115 కోట్లు) పెంచడం గొప్ప విషయమని, ఇది గతంతో పోలిస్తే నాలుగు రెట్లు అధికమని పేర్కొన్నారు. ఈ విజయం, భారత జెర్సీ ధరించి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కనే ప్రతి యువతికి స్ఫూర్తిగా నిలుస్తుందని మిథాలీ అన్నారు.

## హీరో మోటోకార్ప్ నుంచి రానున్న ఎలక్ట్రిక్ బైక్



**న్యూఢిల్లీ, నవంబర్ 03:** దేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ తన ఎలక్ట్రిక్ వాహన విభాగాన్ని మరింత విస్తరించే దిశగా పెద్ద అడుగు వేసింది. ఇప్పటికే విడా"బ్రాండ్ కిందఎలక్ట్రిక్ స్కూటర్లను మార్కెట్లోఅందుబాటులో ఉంచిన ఈ సంస్థ, ఇప్పుడు ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ విభాగంలోకి ప్రవేశించడానికి సిద్ధమవుతోంది. ఈ దిశగా, హీరో సోమవారం "ప్రాజెక్ట్ జుశ్రీ" పేరుతో కొత్త ఎలక్ట్రిక్ బైక్ టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్ ప్రస్తుతం ఆటోమొబైల్ ప్రేమికుల్లో మంచి చర్చనీయాంశంగా మారింది. ఇటలీలోని మిలాన్ నగరంలో నవంబర్ 6 నుంచి 9 వరకు జరగనున్న ప్రతిష్ఠాత్మక ని:దిలీతి 2025 ఆటో ఎగ్జిబిషన్‌లో ఈ కొత్త ఎలక్ట్రిక్ బైక్‌ను హీరో అధికారికంగా ప్రదర్శించనుంది. విడుదలైన టీజర్‌ను బట్టి చూస్తే, ఈ బైక్‌ను స్పోర్టీ డిజైన్‌తో తీర్చిదిద్దినట్లు స్పష్టమవుతోంది. షార్ప్ హెడ్‌ల్యాంప్, టెయిల్ ల్యాంప్, స్ప్లిట్ సీట్, వెడల్పాటి హ్యాండిల్‌బార్ వంటి ఫీచర్లు ఇందులో ఉండనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆటోమొబైల్ కంపెనీలు తమ కొత్తహెడ్‌ల్యాంప్ పక్కన"విడా అనే అర్థం వచ్చేలా ఎల్ఈడీ డీఆర్ఎల్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేయడం విశేషం. అనేది ప్రపంచవ్యాప్తంగా ఆటోమొబైల్ కంపెనీలు తమ కొత్త మోడళ్లను ప్రదర్శించే అతిపెద్ద వేదిక. ఈ ఈవెంట్‌లో హీరోతో పాటు రాయల్ ఎన్‌ఫీల్డ్, టీవీఎస్ వంటి ఇతరభారతీయ కంపెనీలు కూడా తమ నూతన వాహనాలను ఆవిష్కరించనున్నాయి. ప్రస్తుతం దేశంలోఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, హీరో విడా నుంచి రాబోతున్న ఈ కొత్త ఎలక్ట్రిక్ బైక్‌పై మార్కెట్‌లో మంచి అంచనాలు నెలకొన్నాయి. బైక్‌కు సంబంధించినబ్యాటరీసామర్థ్యం, రేంజ్, ఇతర ఫీచర్ల పూర్తి వివరాలు ఆవిష్కరణ సందర్భంగా వెల్లడి కానున్నాయి.

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌పై బీఆర్ఎస్ రాజకీయాలు సరైనవి కావు



**హైదరాబాద్, నవంబర్03:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పురోగతిని పరిశీలించారు. హెలీ మాగ్నటిక్ సర్వేకోసం సిద్ధంగాఉన్నహెలికాప్టర్, ఆధునిక పరికరాలనుపరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. టన్నెల్ పనులపై రాజకీయాలు చేయవద్దు–సీఎం టన్నెల్ బోరింగ్ యంత్రాలతో పనులు సాంకేతికంగా కష్టంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని పూర్తి చేయడానికి కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ పనులను రాజకీయ రంగంలోకి లాగడం సరికాదని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా టన్నెల్‌ను పూర్తిచేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో టన్నెల్ పనులు నిలిచిపోయాయిప్రాజెక్టు ప్రారంభ దశలో రూ.1,986 కోట్ల వ్యయంతో ఆమోదించ బడిందని, గతరెండు దశాబ్దాలుగా అనేక అవరోధాలు ఎదురయ్యాయని సీఎం వివరించారు. తెలంగాణ ఏర్పాటయ్యే సమయానికి 30 కిలోమీటర్ల టన్నెల్ పనులు పూర్తయినప్పటికీ, బీఆర్ఎస్ పాలనలో దాదాపు 10కిలోమీటర్లకు మించి పనులుజరగలేదని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక ఖర్చు–రేవంత్ విమర్శబీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల కాంట్రాక్టర్లకు రూ.1.86 లక్షల కోట్లు చెల్లించగా, అందులో కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ.1.06 లక్షల కోట్లు వినియోగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇతర జిల్లాలకు అవసరమైన నీటి ప్రాజెక్టులను కేసీఆర్ నిరక్ష్యం చేశారని ఆయన మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌తో పోల్చిన తెలంగాణ పరిస్థితిఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును విస్తరిస్తున్నా, అప్పటి సీఎం కేసీఆర్ మాత్రం చర్యలు తీసుకోలేదని రేవంత్ అన్నారు. తగిన పెట్టుబడి పెట్టి ఉంటే నల్గొండ వంటి జిల్లాలకు సాగునీరు అందేదని ఆయన వ్యాఖ్యానించారు.

## జైపూర్‌లో మరో ఘోరమైన రోడ్డు ప్రమాదం. 10 మంది మృతి



**జైపూర్, నవంబర్01:** ఇవాళ రాజస్థాన్‌లోని జైపూర్‌లో మరో ఘోరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదం నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. జైపూర్‌లో ఒక డంపర్ ప్రజలకు ప్రాణాపాయంగా మారింది. లోహా మండి ప్రాంతంలో వేగంగా వచ్చిన ఒక డంపర్ అదుపుతప్పిఅనేక వాహనాలను ఢీకొట్టింది. ఇలా ఒకదాని తర్వాత ఒకటి అనేక వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ భయానక ప్రమాదంలో ఇప్పటి వరకు దాదాపు 10 మంది మరణించారు. మరికొందరు తీవ్రగాయాలపాలయ్యారు. అదే సమయంలో ఈ దుర్ఘటనలో దాదాపు 10కి పైగా వాహనాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఇవాళ మధ్యాహ్నం హర్మాడా పోలీస్ స్టేషన్ పరిధిలోని లోహా మండీ ప్రాంతంలో ఒక డంపర్ అత్యంత వేగంగా వెళ్లింది. అది కాస్త ఆ స్పీడ్‌లో అదుపుతప్పి రోడ్డుపై ప్రయాణిస్తున్న పలు వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో దాదాపు 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మందికి పైగా ప్రయాణికులు తీవ్ర గాయాలపాలయ్యారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ముందున్న వాహనాలను బలంగా ఢీ పోలీసుల ప్రకారం.. మధ్యాహ్నం 2 గంటల సమయంలో డంపర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ముందున్న వాహనాలను బలంగా ఢీకొట్టాడు. దాదాపు 10 నుంచి 12 వాహనాలు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యాయి. అందులో ఎక్కువగా బైక్‌లు, కార్లు, ఆటోలు ఉన్నాయి. దీంతో రోడ్డుపై భీకరమైన శబ్దాలు, ప్రజల ఏడుపులతో వాతావరణం విషాదకరంగా మారింది. ఈ ఘోరమైన విషాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. అనంతరం గాయపడిన వారిని సమీప హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. వీరిలో ఇంకొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పోలీసుల ప్రకారం.. మధ్యాహ్నం 2 గంటల సమయంలో డంపర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ముందున్న వాహనాలను బలంగా ఢీకొట్టాడు. దాదాపు 10 నుంచి 12 వాహనాలు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యాయి. అందులో ఎక్కువగా బైక్‌లు, కార్లు, ఆటోలు ఉన్నాయి. దీంతో రోడ్డుపై భీకరమైన శబ్దాలు, ప్రజల ఏడుపులతో వాతావరణం విషాదకరంగా మారింది. ఈ ఘోరమైన విషాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. అనంతరం గాయపడిన వారిని సమీప హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. వీరిలో ఇంకొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.



## "శివ"లో మోహన్ బాబు పాత్రను వద్దన్నా ఆర్జీవీ..కారణం

**టాలీవుడ్, నవంబర్03:** తెలుగు సినిమా చరిత్రలో మైలురాయిగా నిలిచిన శివసినిమా, నాగార్జున కథానాయకుడిగా, రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమా తన కాలంలోనే ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ క్లాసిక్ చిత్రం అత్యాధునిక 4 టెక్నాలజీతో మెరుగుపరచి, నవంబర్ 14న థియేటర్లలో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. రౌడీ గణేశ్ పాత్రపై ఆసక్తికర సమాచారం సినిమాలోని రఘువరన్ గ్యాంగ్‌లోని రౌడీ గణేశ్ పాత్ర కథలో కీలక భాగంగా నిలిచింది. హీరోను హెచ్చరించే సన్నివేశంలో ఈ పాత్ర మరింత ప్రభావవంతంగా ఉండాలని ఉద్దేశించి, నిర్మాత అక్కినేని వెంకట్ ప్రముఖ నటుడు మోహన్ బాబు పేరును సూచించారు. ప్రేక్షకులకు తెలిసిన నటుడు ఉంటే సన్నివేశం మరింత బలంగా పడుతుందని ఆయన భావించారు. అయితే, డైరెక్టర్ రాంగోపాల్ వర్మ ఈ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, మోహన్ బాబుకు తెలుగు ప్రేక్షకుల మధ్య ఫ్యామిలీ మ్యాన్ ఇమేజ్ ఉంది. అతని ప్రత్యేకమైన డైలాగ్ డెలివరీ స్టైల్ రౌడీ పాత్రలో ఉన్న క్రూరత్వాన్ని తగ్గిస్తుంది. ఆ పాత్రకు కావలసిన భయం, ప్రభావాన్ని చూపించలేరు. ఇది సన్నివేశం సహజత్వానికి ప్రతికూలంగా ఉంటుంది. కొత్త నటుడు ఎంపికపాత్రకు వాస్తవికతను తెచ్చే ఉద్దేశంతో, వర్మ ఆ పాత్ర కోసం విశ్వనాథ్‌ను ఎంపిక చేశారు. సినిమా విడుదలైన తరువాత, ఆయన తీసుకున్న నిర్ణయం ఎంత సరిగ్గా ఉన్నదో ప్రేక్షకులు, సినీ వర్గాలు అంగీకరించాయి. ఈ 4 రీరిలీజ్ సందర్భంగా, శివకి సంబంధించిన ఈ పాత జ్ఞాపకాలు మళ్లీ సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## భారత మహిళా జట్టుకు భారీ నజరానా ప్రకటించిన బీసీసీఐ




**ముంబై, నవంబర్03:** టీమ్ ఇండియా ఐసీసీ ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్‌ను గెలుచుకుని ప్రపంచ వేదికపై భారత గర్వాన్ని మరోసారి నింపింది. ఈ చారిత్రాత్మక విజయం తర్వాత భారత మహిళా క్రికెటర్లపై అభినందనల వర్షం కురుస్తోంది. క్రీడా ప్రేమికులు మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు, సినీ తారలు, రాజకీయ నాయకులు అందరూ ఈ జట్టును ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఐసీసీ ప్రకటించిన బహుమతి ప్రకారం విజేతగా నిలిచిన భారత జట్టుకు రూ.39.55 కోట్ల ప్రైజ్ మనీగా లభించనుంది. ఈ విజయం కేవలం ట్రోఫీ పరిమితం కాకుండా ఆర్థికపరమైన గౌరవాన్ని కూడా తెచ్చిపెట్టింది. ఇక రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా జట్టుకు రూ.19.77 కోట్ల ప్రైజ్ మనీగా దక్కనుంది. టోర్నమెంట్ మొత్తం సజావుగా సాగిన తీరు, ఆటగాళ్ల నిబద్ధత, పోటీ స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఐసీసీ ఈసారి మహిళా క్రికెట్లో ప్రైజ్ మనీని గణనీయంగా పెంచడం కూడా గమనార్హం. ఈ ప్రపంచకప్ భారత మహిళా క్రికెట్‌కు మైలురాయిగా నిలిచింది. ప్రపంచ క్రీడా రంగంలో మహిళల స్థానాన్ని మరింత బలంగా నిలబెట్టిన ఈ ఘనత భవిష్యత్ తరాల మహిళా ఆటగాళ్లకు ప్రేరణగా నిలుస్తోంది. అంతేకాక, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సకారియా ప్రకటించిన రూ.51 కోట్ల అదనపు బోనస్‌తో కలిపి మొత్తం భారత మహిళా జట్టుకు సుమారు రూ.93.66 కోట్ల వరకు అందే అవకాశం ఉంది. ఇందులో ప్రైజ్ మనీతో పాటు బోనస్‌లు, పార్టిసిపేషన్ ఫీజులు కూడా ఉన్నాయి. ఈ భారీ మొత్తంతో టీమ్ ఇండియా ఆటగాళ్లకు గౌరవం మాత్రమే కాదు, మరింత ఉత్సాహం కూడా లభించనుంది. ఇది భారత క్రీడా చరిత్రలో అత్యధిక ఆర్థిక బహుమతిగా నిలవనుందని నిపుణులు చెబుతున్నారు. ఈ విజయంతో "ఉమెన్స్ ఇన్ బ్లూ" గ్లోబల్ స్టేజ్‌పై కొత్త ప్రమాణాలు సృష్టించి, దేశ గౌరవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లారు.

## వరల్డ్‌కప్‌లో రాణించిన కడప యువ క్రికెటర్



**ముంబై, నవంబర్03:** చరణి కడప జిల్లా వీరప్ప మండలం ఎర్రమల్లె గ్రామానికి చెందినది. భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. కోట్లాది అభిమానుల కలలను సాకారం చేస్తూ వన్డే ప్రపంచకప్ (2025) ను ముద్దాడింది. నిన్న జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. ఈ చారిత్రాత్మక విజయానికి కడపకు చెందిన యువ క్రికెటర్ శ్రీ చరణి చేసిన ప్రదర్శన ఎంతో కీలకమైంది. మొత్తం 9 మ్యాచ్‌లలో 14 వికెట్లు తీసి ప్రపంచస్థాయిలో తన ప్రతిభను చాటుకుంది. దీప్తి శర్మ (22 వికెట్లు) తర్వాత భారత్ తరఫున టాప్ 10లో చోటు దక్కించుకున్న ఏకైక బౌలర్‌గా నిలిచిన శ్రీ చరణి ప్రదర్శన తెలుగు రాష్ట్రాలకు గర్వకారణమైంది. తొలిస్థానంలో ఉన్న దీప్తి శర్మ(22) తర్వాత ఇండియా నుంచి శ్రీ చరణి మాత్రమే టాప్ 10లో చోటు దక్కించుకోవడం విశేషం. డిసెంబర్ 2024లో జరిగిన మూడవ వేలంలో, చరణిని ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ .. 55 లక్షలకుకొనుగోలు చేసింది. గాంధీ స్టేడియంలోజరిగిన సీనియర్ ఉమెన్స్ మల్టీడే ఛాలెంజర్ ట్రోఫీలో ఇండియా తీతో జరిగిన మ్యాచ్‌లో ఆమెపడగొట్టింది.

## మీడియాపై మండిపడ్డ సిద్ధరామయ్య



**తిరువనంతపురం, నవంబర్03:** కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు గురించి పార్టీ అధిష్ఠానం మీకుచెప్పిందా? అని ముఖ్యమంత్రిసిద్ధరామయ్య మీడియాపై అసహనం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో, మీడియా ప్రతినిధులు ఈ విషయం పై ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. మీడియాకు సీఎం సూచన ఇలాంటి విషయాలపై కొందరు ఎప్పుడూ ఏదో ఒకటి చెబుతుంటారని, వారి మాటలను పట్టించుకోవాల్సిన అవసరంలేదని సిద్ధరామయ్య అన్నారు. ఈ విషయంలో ప్రజల కంటే ఎక్కువగా మీడియానే ఆసక్తి చూపుతోందని ఆయన విమర్శించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ముఖ్యనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఈ విషయంపై ఏదైనా చెప్పినప్పుడే దాని గురించి మాట్లాడాలని ఆయన సూచించారు.

మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై చర్చ బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చిస్తామని సిద్ధరామయ్య తెలిపారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి మార్పు గురించి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీ.కె.శివకుమార్‌లు వేర్వేరుగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో చర్చలు జరపనున్నట్లు ప్రచారం జరుగుతోంది. డీకే శివకుమార్ నవంబర్ 11న ఢిల్లీలో పర్యటించనుండగా, సిద్ధరామయ్య 15వ తేదీన కాంగ్రెస్ నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.